చెకుముకి సైన్స్ పరీక్షలు ప్రశాంతం

విశాలాంధ్ర-కూనవరం : ఆంధ్రప్రదేశ్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ మరియు యు.టి.ఎఫ్ సహాకారం తో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్షలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూనవరం లో నిర్వహించారు.ఈ పరీక్షల్లో మర్రిగూడెం,రేపాక,కూనవరం,విజయ సాధన హైస్కూల్, విక్టోరియా మాంటిసోరి హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ టాలెంట్ పరీక్ష లో ప్రైవేట్ విభాగం నుండి విజయసాధన విద్యార్థులు యస్.సౌజన్య ,సచిన్,డి.మహతి మొదటి స్థానం సాధించగా. ప్రభుత్వ విభాగం నుండి మర్రిగూడెం హైస్కూల్ విద్యార్థులు ఎస్.సమీర,ఎ.అభిషేక్,వి.లావణ్య ప్రథమ బహుమతి గెలుపొందారు.ఈ చెకుముకి సైన్స్ సంబరాలు టాలెంట్ పరీక్ష లో మొదటి స్థానం సాధించిన విద్యార్థులందరూ అక్టోబరు 27వ తేదీన జిల్లా స్థాయిలో జరిగే చెకుముకి సైన్స్ టాలెంట్ పరీక్షలలో హాజరు కావాల్సి ఉంటుందని,నిర్వాహకులు తెలిపారు.

గంగవరం బ్రిడ్జి నిర్మాణం చేయాలి : సీపీఐ డిమాండ్

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీధి మండలం దారకొండ పంచాయితీ పరిధి గంగవరం గ్రామంలో బ్రిడ్జి ఇటీవల కురిసిన అతి భారీ వర్షాలకు. బ్రిడ్జి కొట్టుకు పోయింది. అధికారులు ఇటీవల జెసిబితో మరల మరమ్మతులు చేపట్టిన 30 తేదీ సోమవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి బ్రిడ్జి పూర్తిగా కొట్టుకుపోయిందనీ సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కంకిపాటి సత్తిబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగవరం బ్రిడ్జిని దాటి దారకొండ వెళ్ళటానికి గంగవరం చుట్టుపక్క గ్రామాలు పెద్ద గంగవరం పెట్రాయి, నిమ్మచెట్టు గ్రామాల ప్రజలు చాలా ఇబ్బందిపడుతున్నారని తెలిపారు. ఈ గ్రామాల నుండి అత్యవసర పరిస్థితిలో రాకపోకల సౌకర్యం లేనందున ఆస్పత్రి వైద్యానికి గర్భిణీ స్త్రీలకు అనారోగ్యంతో బాధపడే గిరిజనులకు ఎటువంటి ప్రాణ నష్టం జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని అన్నారు. వెంటనే బ్రిడ్జి నిర్మాణం జరిగేలా చర్యలు చేపట్టాలని సత్తిబాబు డిమాండ్ చేశారు.

ప్రధానమంత్రి జన్‌మన్ పథకంలో వసూళ్లు

వసూళ్లకు పాల్పడుతున్న గృహ నిర్మాణ శాఖ సిబ్బంది

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రధాన మంత్రి జన్మన్ యోజన పథకంలో భాగంగా మంజూరయిన గృహ నిర్మాణాల విషయంలో ఆ శాఖ ఉద్యోగులు, సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని యువజన కాంగ్రెస్ నాయకుడు కొర్రా మోహన్ ఆరోపించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వం మంజూరు చేసిన గృహ నిర్మాణాల విషయంలో ఆ శాఖ ఉద్యోగులు చేతివాటం చూపుతున్నారన్నారు. ప్రధానమంత్రి జన్మన్ లబ్ధిదారుల వద్ద భారీగా పెర్సెంటేజ్‌లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పెర్సెంటేజ్ ఇవ్వని గృహ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేయమని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. తమకు జరిగిన అన్యాయం వేరే వాళ్లకి జరగ కుండా చూడాలని పలువురు గృహ లబ్ధిదారులు విషయాన్ని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి భాదిత గృహ నిర్మాణ బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

చాపురాయికి వచ్చే నిధుల్లో 30శాతం పంచాయతీకి కేటాయించాలి

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : పోతంగి పంచాయతీ పరిధిలో ఉన్న చాపురాయి జల విహారికి వచ్చే నిధుల్లో పంచాయతీ అభివృద్ధికి 30% కేటాయించాలని స్థానిక సర్పంచ్ వంతల. వెంకట్రావు, వైస్ సర్పంచ్ శెట్టి జగ్గు నాయుడులు డిమాండ్ చేశారు. మంగళవారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చాపురాయిని తిలకించి పర్యాటకుల సౌకర్యార్థం గతంలోని చాపురాయి అభివృద్ధికి పంచాయతీ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పర్యాటక ప్రాంతాలైన అనేక చోట్ల పంచాయితీ పరిధిలోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహణ సాగుతున్నాయని వారు చెప్పారు. ఐటీడీఏ శాఖ అధికార యంత్రం స్పందించి పోతంగి పంచాయతీ పరిధిలోనున్న చాపురాయి జలా విహారికి వచ్చే నిధుల్లో పంచాయతీ అభివృద్ధికి 30 శాతం కేటాయించాలని, అలాగే పర్యాటకుల వాహనాల పార్కింగ్ వసుల్ల నిర్వహణకు పంచాయితీ ద్వారా టెండర్ కు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

మంచినీటి పథకానికి తాళం

విశాలాంధ్ర౯-అనంతగిరి : మండల పరిధిలో పెద్ద బిడ్డ పంచాయతీ చిమిటి గ్రామంలో మంచినీటి పథకానికి తాళం వేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది గత ప్రభుత్వ హయాంలో ఈ పథకం (ఎ౯ జలకె౯ం) అందుబాటులో రాగా కొత్తగా కూటమి ప్రభుత్వం వచ్చిందనే అక్కసుతో తాళం వేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం ఏదైనప్పటికీ పథకాలనేవి శాశ్వతంగా ప్రజలకు ఉండాల్సిందే కానీ కొందరు వింతగా ప్రవర్తించి ఇది మా ప్రభుత్వం లో వచ్చింది కనుక మీరు వాడడానికి వీలు లేదు అని తాళం వేయడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేసింది ఈ విషయమై ఫిర్యాదు కూడా చేసినట్లు సమాచారం.

ఆసుపత్రికి బెడ్లు పంపిణీ

విశాలాంధ్ర-జీకే వీధి: జీకే వీధి మండలం జర్రెల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోపల రామకృష్ణ ఆరు బెడ్లు అందజేశారు. కేంద్రంలో బెడ్లు అన్నీ పాడైపోయిన కారణంగా అక్కడకు వచ్చే రోగులు బెడ్లలో పడుకుంటున్నప్పుడు ఇబ్బంది కలుగుతుందని చెప్పడంతో ఆస్పత్రి సిబ్బంది, గ్రామ పెద్దల సమక్షంలో ఆ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ. 20 వేలు ఖర్చుతో రూపాయలతో ఆరు బెడ్లను వ్యక్తిగతంగా ఇవ్వటం జరిగిందని ఈ సందర్భంగా రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మూర్ల వెంకటరమణ, సర్పంచ్ వీరోజి నాగరాజు, ఆడప లోవ లక్ష్మి, కడప విష్ణుమూర్తి, జర్త రాజారావు, కూటమి నాయకులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను పరిరక్షించాలి

- స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించి అభివృద్ధి చేయాలి
- స్టీల్ ప్లాంట్‌ను ప్రయివేట్‌పరం చేసే ఆలోచన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలి
- గిరిజన యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి న్యాయం చేయాలి
- ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పాడేరు ఐటీడీఏ ముందు రిలే నిరాహార దీక్ష

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను పరిరక్షించాలని,ప్రైవేట్ పారం చేసే ఆలోచన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని, గిరిజన యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు ఐ టీ డి ఎ ఎదుట మంగళవారం రిలే నిరాహార దీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ కే రాజశేఖర్ అధ్యక్షతన విద్యార్థిని విద్యార్థులు పాల్గొని దీక్షను విజయవంతం చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు కూడా రాధాకృష్ణ విచ్చేసి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కే.రాజశేఖర్, రాధాకృష్ణ మీడియాతో మాట్లాడుతూ విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు అంటూ పోరుబాట పట్టి ఏకంగా 32 మంది ప్రాణత్యాగం చేసి సంపాదించుకున్న విశాఖ ఉక్కుపై ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నాయన్నారు. ఎక్స్‌పర్ట్‌లు రీసెర్చ్ చేసి వైజాగ్ బెటర్ అని తేల్చారు.ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు అనుమతించినప్పటికీ ఆర్థిక కారణాలు చూపి పనుల జాప్యం జరగడంతో మళ్లీ అలజడి రేగిందన్నారు. ఇందిరగాంధీ ప్రధానిగా ఉన్నపుడు మొదట కొన్ని నెలల పాటు దేశంలో అశాంతి, అసంతృప్తి, ఆందోళనలు తీవ్రమయ్యాయని,వరుసగా రెండు సీజన్లు దారుణంగా ఉండటంతో ఆర్థిక పరిస్థితి దిగజారిపోయిందన్నారు. ఇప్పుడు 18 వేల మంది పర్మినెంట్ ఎంప్లాయిస్, 20 వేల మంది కాంట్రాక్ట్ స్టాఫ్‌తో రాష్ట్రంలోనే అతిపెద్ద పరిశ్రమగా, నవరత్న కర్మాగారంగా మొదటి స్థానంలో ఉందన్నారు. అయినా ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. 66 గ్రామాల నుంచి 22వేల ఎకరాలు భూమిని సేకరించింది అప్పటి ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేసిందన్నారు. ఇప్పుడు పూర్తిగా ప్రైవేటీకరణ చేయడం సరైంది కాదన్నారు. పోరాడనిదే ఏహక్కులూ రావంటూ ఆంధ్రులకు నాటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి అన్నమాటలు గుర్తు చేసుకుంటున్నమన్నారు. 1966లో ఇలాగే పోరాడి ముగ్గురు విద్యార్థులతో పాటు, మరో ఆరుగురు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారన్నారు.అదే రోజు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఆందోళనకారులపై పోలీసులు కాల్పులు జరపడంతో 32మంది చనిపోయారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి విద్యార్థి యువజన సంఘాల నాయకులు చిన్నారావు, లక్ష్మణ్, జీవన్, కార్తీక్, తనీష్, సింహాద్రి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ చేతులమీదుగా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-మారేడుమిల్లి : అల్లూరి సీతారామరాజు జిల్లాలోని వివిధ రకాలైన సామాజిక పెన్షన్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకటవ తేదీన ప్రభుత్వ నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం మారేడుమిల్లి మండలంలోని దొరల వీధి గ్రామంలో తానే స్వయంగా పలువురి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేశారు. దీనిలో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెల జిల్లాలోని వివిధ రకాలైన సామాజిక పెన్షన్లను ప్రభుత్వ సిబ్బందితో లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లోని గ్రామాలలో ఉన్న పెన్షన్ లబ్ధిదారులకు ఇండ్ల వద్దకే వెళ్లి పెన్షన్ అందించాలని అధికారులకు ఆయన సూచించారు. పంచాయతీలో అపారిశుధ్యం పై ఆగ్రహం వ్యక్తం చేసి స్థానిక కార్యదర్శి ని సస్పెండ్ చేయాలని జిల్లా పంచాయతీ రాజ్ అధికారిని ఆదేశించారు. అనంతరం మెడికల్ విద్యార్థులు గల్లంత యిన జలతరంగిని ప్రాంతాన్ని సందర్శించారు. ఈ ప్రాంతంలో పూర్తిగా భద్రత వలయాలు ఏర్పాటు చేయాలని అటవీ శాఖ అధికారులకు ఆదేశించారు. పర్యాటకులకు అసౌకర్యం కలగకుండా అత్యవసర సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట రంపచోడవరం ప్రాజెక్టు అధికారి కట్ట సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, డీఎఫ్ఓ భబిత, సబ్ డి ఎఫ్ ఓ, శ్రీవాణి,అటవీశాఖ సిబ్బంది, మారేడుమిల్లి ఎంపీడీవో ఏ వీర కిషోర్, ఎమ్మార్వో, కే సుబ్బారావు, ఏపీఓ రెడ్డి బాబు, మారేడుమిల్లి పంచాయతీ సర్పంచ్ కొండ జాకోబ్, వైస్ ఎంపీపీ రవికుమార్, వైస్ సర్పంచ్, బి.వీరబాబు మండల స్థాయి అధికారులు, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

నూతన ఎస్ఐను కలిసిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా విఆర్ పురం మండల పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్ ఐ గా బాధ్యతలు స్వీకరించిన యం సంతోష్ కుమార్ ను మంగళవారం మండల జనసేన నాయకులు కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు శాలువా తో సత్కరించి నాయకులు పుష్ప గుచ్చం అందించారు. జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ మండల కార్యదర్శి బాగుల అంజన్ రావు ఆధ్వర్యంలో జన సైనికులు కొద్ది సేపు మండల పరిస్థితులు పలు అంశాలపై ముచ్చటించారు. శాంతిభద్రతలపై తమ పార్టీ ఎప్పుడు సహకరిస్తుందని తెలిపారు. మీ అందరి తోడ్పాటు తో మండలంలో శాంతి భద్రతలు సజావుగా ఉండే విధంగా మా సహకారం ఉంటుందని యస్ ఐ సంతోష్ కుమార్ ఈ సంధర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోట్ల రామ్మోహన్ రెడ్డి పెట్ల నాగేంద్రకుమార్, ముంజాపు సాయిరాం,మాదిరెడ్డి శ్రీనివాస్, ముంజపు శ్రీరామ్, ముత్యాల దుర్గాప్రసాద్, కోట్ల సాయిబాబు, పాల్గొన్నారు.

విస్తృత తనిఖీలతో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాలను నివారించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : జిల్లాలో మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నివారణకు విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టరు ఏ. శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డిలు తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రవాణా నివారణకు పోలీసు, ఫారెస్ట్, ఎక్సైజ్ శాఖలతో జాయింటు ఆపరేషను నిర్వహించాలని తెలిపారు. బస్సులు, రైల్వే స్టేషన్లలో డాగ్ స్క్వాడ్‌తో తనిఖీలు నిర్వహించాలన్నారు. చెక్ పోస్టులు వద్ద సి.సి. కెమెరాలు, కంట్రోలు రూం ఏర్పాటుచేయాలని తెలిపారు.

ఈవిఎం గోదామును కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: త్రైమాసిక తనిఖీలలో భాగంగా ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సిబ్బందితో తెరిపించి, భద్రపరచిన ఈవిఎం లను పరిశీలించారు. అనంతరం వాటికి తిరిగి సీళ్లు వేయించారు.

మంత్రి సంధ్యారాణిని కలిసిన లావణ్య

విశాలాంధ్ర-కురుపాం : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యా రాణి ని ఎపి ట్రైకార్ బోర్డు మెంబర్ పువ్వుల లావణ్య మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ట్రైకార్ బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించి నందుకు ధన్యవాదాలు తెలిపారు.కురుపాం నియోజకవర్గంలో ట్రైకార్ ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు గిరిజన యువతకు కల్పించేందుకు సహాకరించాలని ఈసందర్భంగా కోరారు.

ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి

విశాలాంధ్ర-సాలూరు: పేదల సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతీ నెలా ఒకటవ తేదీన పంపిణీ చేసే ఎన్ టీ ఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి సంధ్యారాణి సాలూరు పట్టణం 26వ వార్డులో చెరువుగట్టు, వేంకటేశ్వర కాలనీలో మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉదయాన్నే కలుసుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు తదితర అన్ని వర్గాల ప్రజలకు పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని అన్నారు. జిల్లాలో 1.42 లక్షల మందికి రూ.59.37 కోట్లను పంపిణీ చేస్తున్నామని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమం ఆమెతో పాటు తెదేపా పట్టణపార్టీ నిమ్మాది చిట్టి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వైన్ షాపులు యధావిధిగా పనిచేస్తాయి : సీఐ పద్మావతి

విశాలాంధ్ర-సీతానగరం : సర్కిల్ పరిధిలో వైన్ షాపులు యధావిధిగా పనిచేస్తాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ డి .పద్మావతి తెలిపారు. పలుజిల్లాల్లో వైన్ షాప్ సిబ్బంది ధర్నాలు చేసి మూసివేసారన్న ప్రకటనపై ఆమె మాట్లాడుతూ కొత్త షాపులు ప్రారంభించే వరకు పాతషాపులు నడుస్తాయన్నారు. అన్ని షాపులను పరిశీలించినట్లు తెలిపారు.మంగళవారంనాడు మొదటి రోజు సర్కిల్ పరిధిలో కొత్తగా మద్యం షాపులకు ఒక అప్లికేషన్ కూడా రాలేదని ఆమె తెలిపారు. సర్కిల్ పరిధిలోని సీతానగరం, బలిజిపేట ,గరుగుబిల్లి మండలాలకు చెందినవారు కొత్త షాపులకు దరఖాస్తులను ఆన్లైన్లో గాని, నేరుగాగాని చేసుకోవచ్చని తెలిపారు. తప్పనిసరిగా దరఖాస్తులను మాత్రం తమకార్యాలయానికి అన్ని రకాల ధ్రువీకరణ పత్రాలతో పాటు డీడీ కలిపి%ఎ%అందజేయాలన్నారు.దీనికి సంబంధించి సిబ్బంది కూడా నియామకం జరిగిందన్నారు. రెండులక్షల రూపాయల డిడిని అప్లికేషన్ తో పాటు తప్పనిసరిగా జత చేసి అందజేయాలన్నారు. డిడిలు ఒరిజినల్ ,కాదా అన్నదానిపై బ్యాంకు సిబ్బంది కూడా ఒకరు ఉండి పరిశీలన చేస్తారన్నారు.సర్కిల్ పరిధిలో ఎన్నిషాపులన్నాయన్నదానిపై ఒకటి రెండు రోజులు జిల్లా అధికారుల నుండి స్పష్టమైన ఆదేశాలు రానున్నట్లు తెలిపారు. ఆమెతోపాటు ఎస్సై రాజశేఖర్ పట్నాయక్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ఆర్చరీ ఎంపికలు

రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన ఆదివాసి విద్యార్థులు

విశాలాంధ్ర-సీతంపేట : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఆర్చరీ ఎంపికలను ఐటిడిఎలోని ఎన్టీఆర్ గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఏపీవో జి.చిన్నబాబు మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, చురుకుదనం కలుగుతుందని అన్నారు. ఐటిడిఎ ద్వారా క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. అండర్ 14, 17, 19 విభాగాల్లో ఈ ఎంపికలను నిర్వహించారు. ఈ ఎంపికలకు 150 మంది క్రీడాకారులు హాజరవ్వగా, 68 మందిని ఎంపిక చేశారు సీతంపేట ఏపీఆర్ గర్ల్స్ పాఠశాల నుండి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికవటం జరిగిందని అన్నారు హిమరక లాక్షిత, ఎస్ నీరజ, ఎస్ జోష్న, ఎస్ మాధురి, పోటీల్లో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో గీతాంజలి, డీడీ అన్నదొర, ఏఎంవో కోటిబాబు, జీసీడీవో రాములమ్మ, ఐటిడిఎ స్పోర్ట్స్ ఇంచార్జ్ జాకబ్ దయానందం, పీఈటీలు ఎం. వెంకటరావు, బి.వి.రమణ మూర్తి, కె. రవి, వై శేఖర్, స్థానిక టిడిపి నాయకులు తోట మొఖలింగం, ఇమరక పవన్, హిమరక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేట్‌పరం ఆపాలి

స్టీల్ ప్లాంట్ పరిరక్షణకై ఐక్య విద్యార్థి యువజన సంఘాలు దీక్షలు
పట్టణంలో ర్యాలీ నిర్వహించిన ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్:/బెలగాం : విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటుపరం నిలుపుదల చేయాలని జిల్లాలో మంగళవారం పట్టణ ప్రధాన రహదారిలో కలెక్టర్ ఆఫీస్ వద్దకు విద్యార్థి ఏఐఎస్ఎఫ్ - ఎస్ఎఫ్ఐ నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కె. రాజు ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కార్యక్రమం దీక్షలు జరిగాయి. ఈ సందర్భంగాఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి రవికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.పండు డివైఎఫ్ఐ కార్యదర్శి వెంకట రమణ, ఏఐవైఎఫ్ కార్యదర్శి బీ.టి నాయుడులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఉక్కు కర్మాగారం ద్వారా రాష్ట్రానికి ఆదాయం వస్తున్నప్పటికీ బిజెపితో కలిసి రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చి లక్ష ఉద్యోగాలు సృష్టిస్తామని చెప్పిన అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్టీల్ ప్లాంట్ సమస్య నుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి తిరుపతి లడ్డు కల్తీ నాటకానికి తెరాతీశారన్నారు. ఉత్తరాంధ్రకు బిజెపి చేస్తున్న అన్యాయాన్ని తిప్పి కొట్టిన తమ నిజాయితీని టిడిపి, జనసేన నిరూపించుకోవాలి, వైయస్సార్ కాంగ్రెస్ కూడా బిజెపి కుట్రలకు లొంగిపోతుందో లేక స్టీల్ ప్లాంట్ రక్షణకై నిలుస్తుందో తెలుసుకోవాలని మండిపడ్డారు. స్టీలు ప్లాంటులో పని చేస్తున్న 4000 మంది కార్మికులను పని నుండి నిలిపేసింది. స్టీలు ప్లాంటును మా కార్పొరేట్ మిత్రులకు అమ్మేస్తాం. అమ్మనివ్వకపోతే స్టీలు ప్లాంటును చంపేస్తామని మోది ప్రభుత్వం శపథం చేసిందని, ముఖ్యంగా ఉత్తరాంధ్రకు తలమానికంగా ఉద్యోగ, ఆర్థిక భరోసాగా నిలిచిందన్నారు. స్టీలు ప్లాంటును నాశనం చేస్తే నేటి విద్యార్థులకు భవిష్యత్తు శూన్యమే కదా! విభజన చట్టం ప్రకారం ప్రత్యేక హెూదా, విశాఖ రైల్వే జోన్, కడప స్టీలు ప్లాంటుతో సహా ఏ ఒక్కటి ఇవ్వకపోగా ఉన్న స్టీలు ప్లాంటును నాశనం చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శిలు రెడ్డి వేణు, కే.మన్మధరావు, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్, ఎఐవైఎఫ్ నాయకులు బి.టి నాయుడు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి. పండు, డివైఎఫ్ఐ నాయకులు ఎం. వెంకటరమణ, ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్. సింహాచలం, కె. డేవిడ్, సురేష్, శివ, శ్రీను, వెంకట్, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థి యువజన సంఘ నాయకులు పాల్గొన్నారు. ప్రజా సంఘాల నాయకులు మద్దతు తెలిపారు.

పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పేదలకు సేవలో భాగంగా పింఛన్ల పంపిణీ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.ఒక్క రోజులోనే శత శాతం పంపిణీకి చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. జిల్లావ్యాప్తంగా చేపడుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు,మండల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : మహాత్మగాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతిల సందర్భంగా బుధవారంనాడు మండలంలోని బగ్గందొరలవలస గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మండల బిజెపి అధ్యక్షులు, మాస్ సంస్థ అధినేత బాలూయాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి శ్రీనివాసరావులు ముఖ్య అతిధులుగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చుట్టూ ప్రక్కల గ్రామాల రోగులు పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందాలని కోరారు.

కొత్తవలస, బల్లకృష్ణాపురం గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కొత్తవలస బాలకృష్ణాపురం గ్రామాల్లో మంగళవారం నాడు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా వనరులు కేంద్రం ఏడిఏ శ్రీనివాస్ ,మండల వ్యవసాయ అధికారి అవినాష్ లు మాట్లాడుతూ రైతులు పంటలు మార్పిడి చేసుకుంటే భూమిలో పోషకాలు సమతుల్యంగా ఉంటాయని అలాగే రైతులు ఉలవలు మరియు కాబూల్ శనగలు కొమ్ము శనగలు నువ్వులు పంటలుకు మార్పిడి చేసుకుంటే భూమితో పాటు రైతులు కూడా ఆర్థికంగా మెరుగుపడతారని తెలియచేసారు. రైతులు పొలంపిలుస్తుంది కార్యక్రమంను ఉపయోగించుకోవాలని, రైతులకు రబీ పంటలకు కావాల్సిన విత్తనాలు అపరాలు తో పాటు ఉలవలు కొమ్ముశనగలు వేరుశనగలు విత్తనాలు అందుబాటులో ఉంచుతామని తెలిపారు.అలాగే వీటితో పాటు చిరుధాన్యాలయినా ఊదలు సామలు, అరికలు, రాగివిత్తనాలు అందుబాటులో ఇస్తామన్నారు. కావాల్సిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు లకు తెలియచేయాలని తెలియచేసారు. ప్రభుత్వం స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రైతులు పంటలుదిగుబడులుతో పాటు కొత్తపంటలు వైపు మొగ్గు చూపాలని సంచించారు. తదుపరి రైతులుతో కలసి అరటి, వరిపంటలు పరిశీలించారు. ఆయా పంటల్లో వచ్చే తెగులకు సంబంధించి నివారణ మార్గాలు రైతులకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ స్టాఫ్, గ్రామ వ్యవసాయ సహాయకులు, వెటర్నరీ అసిస్టెంటులు, రైతులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-పార్వతీపురం : ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు ఏ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టరు కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూజిల్లాలో అందుబాటులో గల ఇసుక రవాణాకు బుకింగులు పెంచాలని తెలిపారు. ప్రభుత్వ పనులకు కావలసిన ఇసుక కొరకు సంబంధిత శాఖల అధికారులు ఇండెంటు పెట్టాలని తెలిపారు. కొత్త ఇసుక రీచ్ లను గుర్తించాలని, గుర్తించిన ఇసుక రీచ్ లలో ఇసుకను వెలికితీయుటకు ప్రతిపాదనలు సిద్దంచేయాలని తెలిపారు. ప్రభుత్వం అనుమతులతో వెడుతున్న ఇసుక వాహనాలకు యిబ్బందులు కలిగించకూడదని పోలీసు అదికారులకు జిల్లా కలెక్టరు సూచించారు. అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకరవాణా చేసే వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నేరేడి వద్ద పోలీసు చెక్ పోస్టు ఏర్పాటుచేయాలని తెలిపారు. డెలివరీకి అవసరమైన వాహనాలను వెంటనే సమకూర్చుకోవాలని రవాణాశాఖ అధికారులకు తెలిపారు. ఈసమావేశంలో జాయింటు కలెక్టరు ఎస్.ఎస్. శోబిక, అదనపు ఎస్పీ డా. ఓ.దిలీప్ కిరణ్, పాలకొండ సబ్ కలెక్టరు ఎస్ యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జి.కేశవనాయుడు, మైనింగు, రవాణాశాఖ, ఇరిగేషను అధికారులు పాల్గొన్నారు.

మఠం భాస్కర్ చొరవతో రోడ్డు విస్తరణ

విశాలాంధ్ర-రాజవొమ్మంగి : ఎన్ హెచ్ 516 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సోమవారం రాజవొమ్మంగి అల్లూరి జంక్షన్ వద్ద రహదారి మలుపును ఇరుకుగా నిర్మిస్తుండడంతో జనసేన నాయకులు బోదిరెడ్డి త్రిమూర్తులు, మీడియా మిత్రులు శివ రోడ్డు నిర్మాణంను అడ్డుకొని, ఇదే విషయాన్ని నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు మఠం భాస్కర్ కు తెలియజేసారు,మంగళవారం రాజవొమ్మంగి వచ్చిన భాస్కర్,ఎన్ హెచ్ అధికారులతోను,రెవెన్యూ అధికారులతోను మాట్లాడి రోడ్డుకు అవసరమైన మేర విస్తరణ చేయాలని సూచించారు, హైవే నిర్మాణంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బదులు లేకుండా చూడాలని అధికారులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నాయకులు, ప్రజలు అధికారులు రోడ్డు విస్తరణ పనులు తక్షణమే చేపట్టడంతో ఆనందం వ్యక్తం చేశారు.

పోలీస్ విధులకు కుటుంబ సహకారం ఎంతో అవసరం : ఏఎస్పి జగదీష్

విశాలాంధ్ర-గంగవరం : పోలీస్ తన విధులను సక్రమంగా నిర్వర్తించాలంటే కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని రంపచోడవరం ఏ ఎస్ పి జగదీష్ అన్నారు. 37 సంవత్సరాలు నిర్వర్తించి ఏఎస్ఐ గా పదవీ విరమణ పొందిన ఎం భుజంగరావు పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై డిభూషణం ఆధ్వర్యంలో ఏఎస్ఐ భుజంగరావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ పోలీస్ తన విధులను నిర్వర్తించడం కత్తి మీద స్వాము లాంటిదని ఆయన అన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ అనే పదానికి భుజంగరావు ఒక అర్థమని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో తీగల సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి, ఎస్సై వినోద్, వై రామవరం ఎస్ఐ రామకృష్ణ, గంగవరం ఏఎస్ఐ రజాక్ పోలీస్ సిబ్బందితో కలిసి భుజంగరావు దంపతులను దుస్సాలివాళ్ళతో, పూలదండలతో, పుష్ప గుచ్ఛాలతో, ఘనంగా సన్మానించారు.

సామాజిక పెన్షన్ల పంపిణీ శతశాతం పూర్తి

ఎంపీడీవో ఆశాజ్యోతి, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చింతపల్లి : ఎన్టీఆర్ పెన్షన్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మండలంలో శత శాతం పూర్తి చేయడం జరిగిందని ఎంపీడీవో ఆశాజ్యోతి, ఈఓపిఆర్డి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ మండలంలోని 17 పంచాయతీలలో 22 సచివాలయాల పరిధిలో 9387 మంది పెన్షన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. ఈ 22 సచివాలయాలకు సంబంధించి అత్యధికంగా పెదబరడ సచివాలయం లో 770 పెన్షన్లు ఉండగా, చింతపల్లి 3 సచివాలయ పరిధిలో కేవలం 213 పెన్షన్ లబ్ధిదారులు మాత్రమే ఉన్నారన్నారు. అన్ని సచివాలయాలలోనూ మొదటి రోజే శత శాతం పెన్షన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. అదే క్రమంలో సచివాలయం 2 కు సంబంధించి స్థానిక పంచాయతీ చిలకల మామిడి గ్రామంలో ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కార్యక్రమంలో భాగంగా చిన్నగెడ్డ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ లిల్లీ ఆధ్వర్యంలో సిబ్బంది సామాజిక పెన్షన్ల ను పంపిణీ చేశారు. సచివాలయ పరిధిలో 269 మంది లబ్ధిదారులు వివిధ రకాల పెన్షన్ లు అందుకుంటున్నారని, వారందరికీ ఒకే రోజులో పెన్షన్ అందించి వారి ముఖాల్లో సంతోషాన్ని చూడడం జరిగిందని తెలిపారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమాలలో వారితోపాటు ఆయా సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాటక ప్రియుల సౌకర్యార్థం సిమెంటు రహదారి నిర్మాణం

ఏపీ టూరిజం శాఖ సేవలు సద్వినియోగం చేసుకోండి

పర్యాటక ప్రియులకు పిలుపునిచ్చిన సర్పంచ్ శాంతి కుమారి

విశాలాంధ్ర-చింతపల్లి : ఆంధ్రా కశ్మీర్ లంబసింగి లో పర్యాటకుల సౌకర్యార్థం ఆంధ్ర ప్రదేశ్ టూరిజం శాఖ కల్పిస్తున్న సౌకర్యాలను పర్యాటక ప్రియులు సద్విని యోగం చేసుకోవాలని లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి అన్నారు. ఆంధ్రా కశ్మీర్ అందాలను తిలకించేందుకు లంబసింగి ప్రాంతానికి వచ్చే పర్యాటక ప్రియులకు ఎటువంటి అసౌకర్యం కలుగకూడదనే ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖకు చెందిన కాటేజీ ల వద్దకు వెళ్లేందుకు ఉన్న మెటల్ రహదారిని ఆంధ్ర ప్రదేశ్ టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిమెంటు రహదారి నిర్మాణ పనులను పంచాయతీ రాజ్ శాఖ ఏఈ బాల కిషోర్‌తో కలిసి లంబసింగి పంచాయతీ సర్పంచ్ కొర్ర శాంతి కుమారి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం శీతల వాతావరణంతో పాటు, ప్రకృతి సహజ సిద్ధమైన వనరులతో పర్యాటక ప్రియులకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే ఆంధ్ర కశ్మీర్ లంబసింగి ప్రాంతానికి ఎంతో గుర్తింపు ఉందన్నారు. ప్రకృతి అందాలను తిలకించేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చే పర్యాటకులకు సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ఏ పీ టూరిజం అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు రావుల నాగమణి . మాజీ సర్పంచ్ రఘునాథ్, వైకాపా నాయకులు నాగరాజు, నూకరాజు, చంటి, శ్రీను, లోవరాజు, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల నిర్వహణ భాద్యత రైతు కమిటీలదే

విశాలాంధ్ర-పార్వతీపురం :ఎత్తిపోతల నిర్వహణ పూర్తి భాద్యత రైతు కమిటీలదేనని శ్రీకాకుళం నీటిపారుదల సంస్థ కార్య నిర్వాహక ఇంజనీర్ కే.వి.వి. సుబ్రహ్మణ్యం అన్నారు. ఎపిఎస్ఐడిసి నిర్మించిన ఎత్తిపోతల పథకం భాద్యతా, నిర్వహణ రైతులు, రైతు కమిటీలకు అప్పగించడం జరిగిందన్నారు. నీటి తీరువా వసూలు చేసి ఎత్తిపోతల పథకం నిర్వహణ సక్రమంగా చేయాలని అయన సూచించారు. మండ పంచాయతీలోని జక్కరగూడ, రాయిమానుగూడ గ్రామాల గిరిజన రైతులు సుమారు వంద ఎకరాల్లో వరి, రాగులు, నువ్వులు, మొక్కజొన్న పండిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఎత్తిపోతల పథకం ద్వారా సకాలంలో నీటిని విడుదల చేయాలని సూచించారు. ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని అన్నారు. ఎత్తిపోతల పథకం నిర్వహణకు, రిపేర్లకు రైతు కమిటీలు ఇరవై శాతం ఖర్చు భరించాలని, మిగిలిన మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. సీతంపేట మండలంలోని ఎంగుపేట ఎత్తిపోతల పథకంనకు పంపులు, మోటార్లు, సర్వీసింగ్, ఇతర పనులకు సుమారు ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించామని ప్రకటనలో తెలిపారు.

పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండలంలో గల బాబుసాల, దారేల పంచాయితీలలో పంచాయితి పరిధిలోని గల కాంద్రంగివలస, పెద్దపేట గ్రామాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి ఎ. శ్రీనివాస బాబు ఆధ్వర్యంలో మంగళవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయాధికారి ఎ .శ్రీనివాసుబాబు తెలిపారు ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఆర్గానిక్ వ్యవసాయ పద్ధతులు, పంటల యాజమాన్యం గురించి, పంటలకు కలుగు చీడపీడలు వాటి నివారణ గురించి వివరించారు. భాగంగా రైతులను ఉద్దేశించి మేలు రకలైన పంటలు రైతులు సాగు చేసి అధిక లాభాలు పొందాలన్నారు. గిరిజన ప్రాంతంలో పండే వ్యవసాయ పంటలపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనంతరం పశువైద్యాధికారిణి సౌజన్య దేవి మాట్లాడుతూ వ్యవసాయ సాగుకు ఉపయోగపడే మేలు రకలైన పశు సంపద అభివృద్ధి, మూగ జీవులకు సోకే వ్యాధులనుండి కాపాడుకొనే విధానాలు, వాక్సినేషన్ పై పశువులు గల రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం ఉద్యానశాఖ అధికారిని శరణ్య మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉద్యాన పంటల సాగు చేసేందుకు ప్రభుత్వం ద్వారా అందే సబ్సిడీలుపై వివరించారు. కాఫీ,మిర్యాల తోటల పెంపకం ద్వారా రైతులు ఎక్కువగా లాభాలు పొందవచ్చని అలాగే ప్రభుత్వం దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని, ప్రతి గిరిజన రైతు కాఫీ, మిరియాల పంటల సాగు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో బాబుసాల సర్పంచ్ మఠం బంగరమ్మ, దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, నాంది ఫౌండేషన్ విలేజ్ కోఆర్డినేటర్ పురుషోత్తం, ప్రకృతి వ్యవసాయ సహాయకులు అనిత, కాఫీ లైజన్ వర్కర్ యుంగాధర్, గ్రామ ఉద్యాన సహాయకులు చంద్రుబాబుతో పాటు ఆయా గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వసతి గృహాన్ని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సందర్శన

విశాలాంధ్ర-బెలగాం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు సంబంధించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కె. విజయ కళ్యాణి పార్వతీపురం లో ఉన్న ప్రభుత్వ వెనకబడిన వర్గాల బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఆ సమయంలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఈ. అప్పన్న, హాస్టల్ వార్డెన్ సుభద్ర హాజరైనారు. వసతి గృహం యొక్క రికార్డులను పరిశీలించారు. వసతి గృహంలో 54 మంది బాలికలు ఉన్నట్లు తెలిపారు. వసతి గృహాన్ని అద్దె భవనంలో నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్నారు. 54 మంది విద్యార్థులకు గాను 9గదులు మాత్రమే ఉన్నాయి. వంటగది, స్టోర్ రూం పరిశీలించారు. విద్యార్థులకి మెనూ సక్రమంగా అమలవుతున్నది లేనిది పరిశీలించారు. విద్యకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సరిగ్గా అమలు అవుతున్నది లేనిది పరిశీలించారు. విద్యార్థులకు సకాలంలో వైద్య సేవలు అందించడానికి వైద్య సిబ్బంది ఎవరైనా వస్తున్నారా లేదా అని ఆరా తీశారు. భవనం యొక్క స్లాబ్ పెచ్చులూడి వర్షానికి లీక్ అవుతున్నట్లు గమనించారు. తుప్పు పట్టి పెచ్చులు ఊడుటను పరిశీలించారు. మరుగుదొడ్లను పరిశీలించగా అవి చాలా అపరిశుభ్రంగా ఉన్నట్లు గమనించారు. వసతి గృహం యొక్క అటెండర్ను పిలిచి మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని హితవు పలికారు.



సామ్‌సంగ్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్' ఫెస్టివల్ ప్రారంభం

విశాలాంధ్ర- పాడేరు: భారతదేశంలో అతిపెద్ద కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్ సెప్టెంబర్ 26 నుండి తన అతిపెద్ద ఫెస్టివ్ సేల్ 'ఫ్యాబ్ గ్రాబ్ ఫెస్ట్'ని ప్రకటించింది. గెలాక్సీ స్మార్ట్‌ఫోన్లు, టా బ్లెట్స్, ల్యాప్‌టాప్‌లు, ఉపకరణాలు, ధరించగలిగిన వస్తువులు, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలు, స్మార్ట్ మానిటర్లు వంటి వాటిపై అద్భుతమైన డీల్స్ మరియు క్యాష్‌బ్యాక్‌ను అందజేస్తోంది. మునుపెన్నడూ లేని ఈ ఆఫర్లు సాంసంగ్ డాట్ కామ్, సామ్ సంగ్ షాప్ యాప్, సామ్ సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లలో అందుబాటులో ఉంటాయి. ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి. ఈ ఫెస్టివ్ సేల్ ప్రధాన అంశం ఎక్కువ కొనండి ఎక్కువ ఆదా చేయండి. సాంసంగ్ డాట్ కామ్ లేదా సామ్‌సంగ్ షాప్ యాప్ ద్వారా కొనుగోలు చేసేటప్పుడు ఎంపిక చేసిన స్మార్ట్‌ఫోన్లు, ధరించగలిగేవి, స్మార్ట్ టీవీలు, డిజిటల్ ఉపకరణాలపై మాత్రమే ఈ ఆఫర్ వర్తిస్తుంది.

ప్రజాదర్బార్ పేరిట ఇంటికి పిలిపించుకోవడం స్వాతంత్రం కాదు... బానిసత్వం

- వైకాపా ప్రభుత్వంలో ఉపముఖ్యమంత్రి హోదాలో ప్రతీగడపకు వెళ్లాను
- కూటమి పాలనలో ప్రజలకు కాదు పాలకులకు స్వాతంత్ర్యం వచ్చింది
- ప్రజాధనం దుర్వినియోగ పరుస్తూ అనునిత్యం మంత్రి విమానప్రయాణం చేస్తున్నారు
- మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : సాలూరు ప్రజలకు సమస్యలు చెప్పుకునే స్వాతంత్ర్యం వచ్చిందని మంత్రి సంధ్యారాణి చెప్పడం విడ్డూరంగా ఉందని మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు.మంగళవారం తన నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ అనేది రాజరిక పాలనను గుర్తుచేస్తుందన్నారు.ప్రజాదర్బార్ పేరిట ప్రజలను ఇంటికి పిలిపించుకుంటున్నారన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి విధానాలకు తావులేదన్నారు.ప్రజాస్వామ్య దేశం లో ప్రజలే ప్రభువులని ప్రజల వద్దకే పాలకులు వెళ్లి సమస్యలు పరిష్కరించాలన్నారు.గత ప్రభుత్వం హయాంలో ఉపముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ తాను ప్రతీ గడపకి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడం మరియు పరిష్కరించడం జరిగిందన్నారు.ప్రస్తుత ప్రభుత్వం లో ప్రజా దర్బార్ పేరిట ప్రజలనే మంత్రులు,ప్రజాప్రతినిధులు ఇంటికి పిలిపించుకొని హంగామా చేస్తున్నారన్నారు.ప్రజాసమస్యలు పరిష్కరించకుండా గ్రీవెన్స్ ల పేరిట కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.ఆర్నెల్లు తరువాత గ్రీవెన్స్ లో వచ్చిన వినతులలో ఎన్ని పరిష్కరించరించారో ఆర్టీఐ చట్టం ద్వారా తెలుసుకొని ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు.రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు.ముగ్గురు ఐపిఎస్ అధికారులను సస్పెండ్ చేసిన సమయంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ స్వయంగా రెడ్‌బుక్ అనుసరించి సస్పెన్స్ చేయడం జరిగిందని అన్నారన్నారు. సూపర్ సిక్స్ పథకాలు లేవని అవి అట్టర్ ఫ్లాఫ్ అని ఎద్దేవా చేశారు.

భూమి పత్రాలపై చంద్రబాబు, సత్య ప్రసాద్ బొమ్మలు... గత ప్రభుత్వం హయాంలో పాసు పుస్తకాలు, వన్‌బి లలో జగన్మోహన్ రెడ్డి బొమ్మ వేసుకున్నారని విమర్శించిన తెదేపా నాయకులు నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వన్‌బి లపై ముఖ్యమంత్రి చంద్రబాబు,రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ బొమ్మలును వేశారన్నారు.ఇది సరైన పద్ధతి కాదన్నారు.ప్రభుత్వం ఏదైనా రైతుల భూ హక్కు పత్రాలపై నాయకుల ఫోటో లు ముద్రించకూడదన్నారు.గతంలో జగన్మోహన్ రెడ్డికి కూడా భూహక్కు పత్రాలపై ఫోటో వద్దనే చెప్పామన్నారు.మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఫోటో పెట్టుకున్నారు.రైతుల భూములపై జగన్ ఫోటో ఏమిటని పదే పదే ప్రశ్నించేవారని ఇప్పుడు చంద్రబాబు,సత్యప్రసాద్ ఫోటో లపై ఆమె స్పందించాలన్నారు.

వందరోజులు వైకాపాను విమర్శించడమే... కూటమి ప్రభుత్వం వందరోజుల పాలన వైకాపాను విమర్శించడానికే సరిపోయిందని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేసిందేమి లేదని కెకె సర్వేసంస్థ అధినేత కొండేటి కిరణ్ అన్నారని గుర్తుచేశారు. వైకాపాను విమర్శించడమే వైసీపీకి శ్రీరామరక్ష అని కెకె చెప్పారన్నారు.వందరోజుల పాలనపట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ఆయన వెల్లడించారన్నారు. సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తే వైకాపా శ్రేణులు సహకరిస్తాయని తెలిపారు.

ప్రజల సొమ్ముతో విమానం లో గిర్రున తిరుగుతున్న గిరిజనశాఖా మంత్రి : గత ప్రభుత్వం హయాంలో ఉపముఖ్యమంత్రిగా ఉన్న తాను ప్రజాసొమ్మును ఆదా చేస్తే ప్రస్తుత గిరిజనసంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి.సంధ్యారాణి అనునిత్యం విమానాలలో ప్రయాణిస్తూ ప్రజాసొమ్మును దుర్వినియోగ పరుస్తున్నారన్నారు.ఉపముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ అత్యవసర వేళల్లో తప్ప మిగిలిన సందర్భాలలో విమానప్రయాణం చేయలేదన్నారు. ప్రస్తుత గిరిజనశాఖా మంత్రి ప్రజాసొమ్ముతో అనునిత్యం విమానంలో ప్రయాణిస్తున్నారని, స్వాతంత్రం ప్రజలకు రాలేదని ప్రజల సొమ్మును ఖర్చు చేసేందుకు మంత్రులకు,ఎమ్మెల్యే లకు వచ్చిందని ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు వైస్ ఎంపిపి రెడ్డి సురేష్,శివరాంపురం సర్పంచ్ జరజాపు మోహన్,పారన్నవలస సర్పంచ్ చొంగలి లక్ష్మణ,కౌన్సిలర్ సింగారపు ఈశ్వరరావు,వైకాపా నాయకులు వేణు తదితరులు ఉన్నారు.

విశాఖ కేజీహెచ్‌లో డెంగ్యూ జ్వరంతో విద్యార్థి మృతి

మన్యంలో ఆగని గిరిజన విద్యార్థి మరణాలు

విశాలాంధ్ర-కొమరాడ : డెంగ్యూ జ్వరంతో గిరిజన విద్యార్థి మృతి చెందిన ఘటన కొమరాడ మండలంలో చోటుచేసుకుంది. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కద్రక శారద(14) విశాఖపట్నంలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. కొమరాడ మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న కొమరాడ మండలం జాకురు గ్రామానికి చెందిన కద్రక శారద (14) గత వారం రోజులుగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం విశాఖపట్నం కేజీహెచ్ ఆసుపత్రిలో మృతి చెందినట్లు తెలిసింది. పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం గత నెల 18వ తేదీ నుంచి శారద అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తండ్రి కంద్రిక నర్సింగు తెలిపారు. తన కూతురు శారదకి అమ్మవారు సోకిందని ఇంటికి వెళ్లి వైద్యం చేయించుకుంటానని చెప్పినప్పటికీ తమ పిల్లను తన ఇంటికి పంపించకుండా అక్కడ పాఠశాల సిబ్బంది పార్వతీపురం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారని తెలిపారు. ముందుగా కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అనంతరం మన్యం జిల్లా ఆసుపత్రికి తరలించారు. రెండు రోజుల తర్వాత తగ్గిందని తీసుకురావడంతో వెంటనే మల్ల పాఠశాల సిబ్బంది ఆసుపత్రికి తీసుకువెళ్లి తనిఖీలు చేయగా రెండు రోజుల తర్వాత డెంగ్యూ జ్వరం ఉన్నట్లు గుర్తించారని పాఠశాల సిబ్బంది తెలిపారు . మరో రెండు రోజులపాటు చికిత్స అందించి పరిస్థితి విషమించడంతో 25వ తేదీన విశాఖపట్నం కేజే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు. పరిస్థితి విషమించడంతో రోజురోజుకీ రక్తంలో ప్లేట్లెట్లు తగ్గిపోవడంతో మంగళవారం ఉదయం 7 గంటల సమయంలో శారద మృతి చెందినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి మృతదేహాన్ని సొంతూరు జాకురు గ్రామానికి తరలించారు. గత వారం రోజులుగా స్థానిక కేజీబీవీ పాఠశాలలో పదుల సంఖ్యలో విద్యార్థులకు జ్వరాలతో బాధపడుతున్న అక్కడ సిబ్బంది పూర్తిస్థాయిలో చికిత్స అందడం లేదని తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. అత్యధికంగా జ్వరాలతో బాధపడుతున్న పిల్లలను గత రెండు మూడు రోజుల నుంచి ఇంటికి పంపించినట్లు పలు ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి . ఏది ఏమైనా పక్కనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆస్పత్రి ఉన్నప్పటికీ పాఠశాలలో జ్వరాలతో పిల్లలు బాధపడుతున్న వారికి చికిత్స అందే ఒక పోవడం పాఠశాల సిబ్బంది విద్యార్థులపై నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తల్లిదండ్రుల నుంచి ఆవేదనలు వ్యక్తం అవుతున్నాయి. పాఠశాల సెలవులు మూడో తేదీ నుంచి అయినప్పటికీ కూడా పిల్లలను మంగళవారం ఉదయం నుండి పిల్లలను ఇంటికి పంపించి పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తల్లిదండ్రుల నుంచి మాటలు వినిపిస్తున్నాయి. కొంతమంది పిల్లలు జ్వరాలతో బాధపడుతున్నట్లు తల్లిదండ్రులు గుర్తించారు. ఏది ఏమైనా సుమారు పది రోజు పార్వతీపురం జిల్లా ఆసుపత్రి విశాఖ కేజీహెచ్ ఆసుపత్రులలో చికిత్స పొందినప్పటికీ ఫలితం లేకపోవడంతో ప్రభుత్వ ఆసుపత్రిలు తీరుపై తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గిరిజన విద్యార్థిని మరణాలను అరికట్టేందుకు ప్రభుత్వం అధికారులు ఇటువంటి చర్యలు చేపట్టకపోవడంతో ఇలాంటి మరణాలు సంభవిస్తున్నాయని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా గిరిజన విద్యార్థులకు ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థి గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి ఇప్పటికైనా మన్యం జిల్లా ఉన్నంత అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఎటువంటి సమస్య అయినా పరిష్కరిస్తానంటారు... మరి గిరిజన సమస్యలు పట్టవా...

మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర

విశాలాంధ్ర-సాలూరు : సమస్య ఏదైనా చిటికెలో పరిష్కారం చూపుతున్నారని ప్రచారం గావిస్తున్న గిరిజన శాఖామంత్రి సంధ్యారాణికి గిరిజన సమస్యలు పట్టవా అని మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే షెడ్యూల్డ్ గ్రామాలగా గుర్తించి జీఓ నంబర్ 3 ని పునరుద్ధరిస్తానని మంత్రి మాటిచ్చారని,లోకేష్ బాబుతో కూడా సాలూరులో నిర్వహించిన శంఖారావం సభలో ప్రస్తావించారన్నారు. ప్రస్తుతం ఆ దిశగా ప్రయత్నం చేయకపోవడాన్ని గిరిజనులు, గిరిజన సంఘాలు ప్రశ్నిస్తున్నాయన్నారు. గతంలో సాలూరు మండలం లోని జగ్గుదొరవలస గ్రామంలో వెయ్యిరోజులకు పైగా గిరిజనులు నిరసన దీక్షలు చేపట్టారని అన్నారు.1400 పైగా గిరిజన గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలగా గుర్తించి జీఓ నంబర్ 3ని పునరుద్ధరించాలని వారంతా డిమాండ్ చేశారని అయితే వైకాపా ప్రభుత్వం చేయలేకపోయిందన్నారు. అందుకు నిరసనగా ఎన్నికలలో వారంతా కూటమికి బాసటగా నిలిచి గద్దెనిక్కించారన్నారు.వైకాపా ప్రభుత్వం హయంలో వెయ్యి రోజులు నిరసన దీక్ష చేపట్టినప్పుడు జగ్గుదొరవలస గిరిజనుల వద్దకు వెళ్లి వైకాపాకు వ్యతిరేకంగా మాట్లాడి స్థానిక గిరిజనులకు మద్దతు తెలిపిన సంధ్యారాణి,భంజ్‌దేవ్ లు ప్రస్తుతం షెడ్యూల్డ్ గ్రామాల సమస్యపై దృష్టి పెట్టి పరిష్కరించాలని గిరిజనులు కోరుతున్నారన్నారు. ఎప్పుడు చేస్తారో చెప్పాలని గిరిజనులు,గిరిజన సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారన్నారు. షెడ్యూల్డ్ గ్రామాలగా గుర్తించి జీఓ నంబర్-3ని పునరుద్ధరణ చేబడితే మీమంతా మీకు అండగా ఉంటామన్నారు.ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు,ఎన్నికల ముందు లోకేష్,ఎన్నికల తరువాత సాక్షాత్తు ముఖ్యమంత్రి ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలలో జీఓ నంబర్-3 ప్రస్తావన తీసుకువచ్చారన్నారు.మీరిచ్చిన హామీలను నెరవేర్చి గిరిజనులకు స్వతంత్రాన్ని కలిగించండని కోరారు.మరో స్వాతంత్ర్యం కోసం గిరిజనులు పోరాటకుండా ఉండేందుకు ముందుగానే మీరిచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తాను ఉద్యోగిగా ఉన్నప్పటినుండి నేటివరకు గిరిజన సమస్యలపై పోరాటానికి,గిరిజన సంఘాలు,గిరిజన జెఎసి లు చేసే న్యాయపోరాటాలకు తన సహాయ సహకారాలు అందిస్తూ ఉన్నానని పేర్కొన్నారు.గిరిజన సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేసేవారికి సంపూర్ణ మద్దతుతో పాటు సహాయ సహకారాలు అందిస్తానని అల్లూరి జిల్లా,మన్యం జిల్లా గిరిజన జెఎసి నాయకులకు పత్రికా ముఖంగా తెలియజేస్తున్నానన్నారు.ఈ కార్యక్రమం లో ఆయనతో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఐసీడీఎస్ పీడీ

విశాలాంధ్ర-పార్వతీపురం : బాల్యవివాహాలు జరుగకుండా చూడాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ మరియు సాధికారతా అధికారిణి ఎం.ఎన్.రాణి తెలిపారు. ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో బాల్యవివాహాలు, కిశోర వికాసం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈఅవగాహన కార్యక్రమంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ మరియు సాధికారతా అధికారి మాట్లాడుతూ బాల్యవివాహాలు నివారణకు ప్రతి బాలికలను బడికి వెళ్లేవిధంగా ప్రోత్సహించాలని తెలిపారు. బడి, కాలేజీ మానివేసిన 15- 18 సంవత్సరాల బాలికలతో బాలికాసమూహాలు ప్రతి గ్రామంలో ఏర్పాటుచేయాలని తెలిపారు. బాలికా సమూహాలలో మహిళా పోలీసులు కూడా ఉండాలని, వారితో తరచూ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. వారికి ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలు, బాల్యవివాహాలు నిర్వహిస్తే చట్టపరంగా తీసుకొనే చర్యలు, శిక్షలు గూర్చి తెలియజేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు, సూపర్ వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీరు అందించండి : మంచినీటి సమస్యపై కదం తొక్కిన మహిళలు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా కేంద్రమైన పార్వతీపురం పట్టణానికి త్రాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని ఈ సమస్యను పరిష్కరించలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమేనని ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి విమర్శించారు. మంగళవారం పార్వతిపురం పట్టణ మంచినీటి సమస్య పరిష్కారానికై అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి మెయిన్ రోడ్డు మీదుగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎం కృష్ణమూర్తి, ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, ఉపాధ్యక్షులు వి ఇందిర మాట్లాడుతూ పార్వతీపురం పట్టణం నలు దిశలో విస్తరిస్తుందని జనాభా పెరుగుతుందని జిల్లా కేంద్రమైన తర్వాత మరింత రెట్టింపుల్లో జనాభా సంఖ్య పెరిగిందని కానీ వారి అవసరాలకు తగ్గ సౌకర్యాలు త్రాగునీరు సరఫరా మాత్రం మున్సిపాలిటీ, జిల్లా అధికారులు చేపట్టకపోవడం దారుణమని విమర్శించారు. పట్టణానికి త్రాగునీటి సరఫరా చేసే పంపులు, పైపులు, బేవర్ కెడ్, ట్యాంక్ సైజులు పెరగలేదని ఈ విధమైనటువంటి పరిస్థితి ఉంటే నీటి అవసరాలు ఏవిధంగా తీర్చగలరని ప్రశ్నించారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పట్టణ ప్రజల తక్షణ అవసమేగాక భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని తాగునీటిని పట్టణానికి సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వంద కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిఆర్ఓ కేశవ నాయుడుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నిర్వాసితుల సంఘం నాయకులు బంటు దాసు, సిఐటియు జిల్లా కోశాధికారి జి.వెంకటరమణ, సిఐటియు నాయకుడు బి.సూరిబాబు, పి.రాజశేఖర్, లక్ష్మీపతిరాజు, ఐద్వా పట్టణ కమిటీ నాయకులు జి.తులసి, ఎం. గౌరీ, కె. భవాని, జ్యోతి, జయ్యమ్మ, పి. ఉమా, రావనమ్మ, మంగ, లక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ దరఖాస్తుల పంపిణీ

విశాలాంధ్ర-అనంతగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ దరఖాస్తు పారాలను గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల,టోకూరు ప్రధానోపాధ్యాయుల దుద్దు. స్వరూప రాణి మరియు మహిళా ఉపాధ్యాయునిలుపాల్గొన్నారు. అనంతగిరి మండల యూటీఎఫ్ శాఖ నాయకులు సరాజి. మల్లేశ్వరరావు ఉపాధ్యాయులకు అందించడం జరిగింది. తప్పకుండా ప్రతి ఒక్క ఉపాధ్యాయులు ఓటును నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

విశేషాదరణ చూడగొన్న అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్

విశాలాంధ్ర-పాడేరు: ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 విక్రేతలకు అసాధారణమైన ప్రారంభాన్ని ఇచ్చింది. మొదటి 48 గంటల సమయంలో ప్రతి నిముషంలో 1,500కి పైగా యూనిట్లను భారతదేశంవ్యాప్తంగా విక్రయించి స్మాల్ అండ్ మీడియం బిజినెసెస్ (ఎస్ఎంబిలు) అతుల్యమైన వృద్ధిని చూపించింది. మొదటి 24 గంటల సమయంలో ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ (పిఈఏ) ద్వారా అత్యధిక సంఖ్యలో ప్రైమ్ సభ్యులు షాపింగ్ చేసినట్లు నమోదైంది. ద అమేజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ 2024 మొదటి 48 గంటల్లో రికార్డ్ స్థాయిలో 11 కోట్ల కస్టమర్ సందర్శనలు నమోదు చేసింది. 80% టియర్ 2 మరియు చిన్న పట్టణాల నుండి నమోదయ్యారు. బహుళ శ్రేణులలో ఇంతకు ముందు ఎన్నడూ లేని విధంగా అత్యధిక సంఖ్యలో ప్రైమ్ సభ్యులు షాపింగ్ చేసారు, సగటు రోజూవారీ కొనుగోలు కంటే మొదటి 24 గంటల ప్రైమ్ ఎర్లీ యాక్సెస్ లో 8 రెట్లు ఎక్కువగా కొనుగోలు చేసారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

విశాలాంధ్ర-కొమరాడ : మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ విక్రంపురం గ్రామంలో అరుకు పార్లమెంట్ రైతు అధ్యక్షులు చేతుల మీదగా పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా దేవకోటి వెంకట నాయుడు మాట్లాడుతూ కురుపాం నియోజవర్గం శాసనసభ్యురాలు తోయకి జగదీశ్వరి ఆదేశాల ప్రకారం అర్హులైన వాళ్లకే పెన్షన్ పంపిణీ చేయటం జరిగిందని అలాగే కూటమి ప్రభుత్వం ఒకటో తేదీ అయ్యేసరికి పెన్షన్ పంపిణీ జరుగుతుంది అన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామ వాలంటరీ ఉన్నప్పటికీ పదో తేదీ వరకు పంపిణీ చేసే వారిని ఆయన అన్నారు వీఆర్వో సునీత పల్లి రామారావు వెలుగు సిబ్బంది మజ్జిపార్వతి కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు .

జనవిజ్ఞానవేదిక అధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారంనాడు మండల స్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలలనుంచి విద్యార్థులు హాజరుకాగా, నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండలంలోని ప్రథమ స్థానాన్ని కైవశం చేసుకున్నారు. సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని, జోగమ్మపేట కేజీబీవీ విద్యార్థులు తృతీయ స్థానాన్ని సాధించారని నిర్వాహకులు తెలిపారు. వారందరికీ మెమోంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అక్టోబరు 27న జిల్లా స్థాయి చెకుముకి పోటీలలో వీరు పాల్గొంటారని ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఇల్లా ప్రసన్న లక్ష్మి తెలిపారు. ఈకార్యక్రమంలో జెవివి జిల్లా ఉపాధ్యక్షులు రేవళ్ల సతీష్ రాజు, మండల ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ గంట, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పెంట రామకృష్ణలు పాల్గొని కార్యక్రమం గూర్చి వివరించారు. సమాజంలో మూఢనమ్మకాలపై ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. విజేతలను సీతానగరం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసన్న లక్ష్మి ఉపాధ్యాయులు సిబ్బంది అభినందించారు. నిడగల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ సిబ్బంది, కేజీబీవీ ప్రిన్సిపాల్ సంధ్య ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా నేత్ర వైద్య శిబిరం

విశాలాంధ్ర-కురుపాం : అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి డా నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వృద్ధులకు నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు .25 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 10 మందికి దృష్టి దోషం వున్న వారికి కళ్ల జోళ్లు కొరకు సిఫారసు మరియు 9 మందికి అంతర కుసుమం(కాట్రాక్ట్)వున్న వారికి శస్త్ర చికిత్సలు కోసం సిఫారసు చేశారు. వీరికి త్వరలో శస్త్ర చికిత్సలు చేయిస్తామని చెప్పారు. అలానే సాధారణ వ్యాధులకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. కంటి చూపు కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధులు రాకుండా జాగ్రత్తలు, నేత్ర దానం పై అవగాహన తదితర అంశాలపై పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర సురేష్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-గంగవరం : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ దాక్టర్ తీగల ప్రభ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొని పింఛన్లను పంపిణీ చేశారు. ముల్లేరు గ్రామంలో టిడిపి మండల అధ్యక్షుడు పాము అర్జున పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోసు బుల్లియమ్మ సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెకుముకి పరీక్ష నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా వ్యాప్తంగా 15 మండలాలలో మంగళవారం మండల స్థాయి చెకుముకి పరీక్ష నిర్వహించినట్లు జనవిజ్ఞాన వేదిక మన్యం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండపల్లి గౌరునాయుడు, సార్తి మహేశ్వరరావు తెలియజేశారు. 15 మండలాల్లో 450 మంది విద్యార్థులు, టీముకి ముగ్గురు చొప్పున 150 మంది పరీక్షకు హాజరైనట్టు తెలిపారు. మండల స్థాయి పరీక్షలో ప్రథమ స్థానం పొందిన టీం అక్టోబర్ 27న జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి పరీక్షకు అర్హత సాధించినట్లు తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులకు అవగాహన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి పంచాయతీ అద్దరి వీధి గ్రామంలో పొలం పిలుస్తుందినీ కార్యక్రమాన్ని ఎంపీటీసీ పసుపులేటి నాగమణి ,కూటమి నాయకుడు ముక్కల రమేష్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, ఎ డి కె జాహ్నవి శాస్త్రవేత్త, డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎంపీటీసీ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా వస్తున్న పథకాలు, రైతులకు పనిముట్లు యంత్రాలు ప్రభుత్వం సబ్సిడీ ద్వారా అందిస్తుందన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ రైతులు సేంద్రియ ఎరువులు తో వ్యవసాయం చేయటం వల్ల భూమి సారం పెరిగి పంటలు అధిక దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. శాస్త్రవేత్త హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య పద్ధతులు తెగుళ్ల మరియు పురుగులు నివారణ చర్యలు వివరించారు. వెటర్నరీ డాక్టర్ మాట్లాడుతూ పశు పోషణ మరియు జాగ్రత్తలు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు, పసుపులేటి నాగమణి పసుపులేటి రామకృష్ణ, మొక్కల రమేష్ , అంపురంగి ఈశ్వరరావు, అంపురంగి చంటిబాబు, సిద్ధార్థ మార్క్, నాయకులు ,వ్యవసాయ శాఖ సచివాలయం సిబ్బంది ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

నైట్ వాచ్ మెన్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం పెదబొండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నైట్ వాచ్మెన్ బోనెల గౌరమ్మ పదవి విరమణ చేసిన సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయిని గౌరీ అధ్యక్షత వహించారు. నైట్ వాచ్మెన్ గా ఆమె యొక్క సేవలను కొనయాడారు. ఆవిడ పనిచేసిన కాలంలో పాఠశాల భద్రంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల బదిలీపై వెళ్లిన అసిస్టెంట్ మాధవి, ఆఫీస్ సబార్డినేట్ గుణవతులను పాఠశాల సిబ్బంది అంతా సత్కరించారు. వారి సేవలను సీనియర్ సహాయకులు శశిధర్ కుమార్, పాఠశాల సిబ్బంది కార్యదర్శి అమరపు సూర్యనారాయణ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు కొనియాడారు. ఉపాధ్యాయులు ఈశ్వరరావు, ప్రసాదరావు, చంద్రవదన, దావీదు, మహేష్ కుమార్, కృష్ణమూర్తి, రామలింగస్వామి, ఇందిర, చంద్రకళ, జనార్దనరావు, మీనాకుమారి, సి.ఆర్.పి దీప్తి, రాణి, గౌరమ్మ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబాకు పదివేలు పింఛను

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : మండలంలోనీ బీసీ కాలనీకి చెందిన కోట్ల శిరిడి సాయిబాబా కిడ్నీ పేషంట్ గత కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నటువంటి సాయిబాబాకు రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే మిరియాల శిరీష చొరవతో పదివేల రూపాయల పెన్షన్ మంజూరు చేయడం జరిగింది గ్రామ సచివాలయ సిబ్బంది మండల జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ చేతుల మీదుగా నగదు మంగళవారం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు గారు బీరక ప్రకాష్ రావు గారు హై స్కూల్ చైర్మన్ ముత్యాల శంకర్ రావు గారు, బొర్రా సూరి, అచ్చిరాజు, విష్ణు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి తరువాత బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తే చర్యలు

విశాలాంధ్ర-ముంచింగిపుట్టు : మండల కేంద్రంలో రాత్రి 11.గంటల దాటిన తరువాత సరైన కారణాలు లేకుండా ఎవరైనా రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో సంచరిస్తే కఠిన చర్యలు తప్పవని, అటువంటి వారిపై ద్విచక్రవాహనాల దొంగలుగా, గంజాయి స్మగ్లర్లుగా పరిగణించి పోలీసు స్టేషన్ కు తరలించి కేసులు నమోదు చేస్తామని ముంచింగిపుట్టు ఎస్ కె.రవీంద్ర మండల ప్రజలకు హెచ్చరించారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇటీవల కాలంలో బైక్ దొంగతనాలు పెరిగిపోయాయని. ఈ నేపథ్యంలో దొంగతనాలు అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నేరలు నియంత్రణలో భాగంగా కొన్ని కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీంట్లో భాగంగా అత్యావసర సేవలు మినహాయించి ప్రజలు రాత్రి 11గంటల తరువాత రోడ్లపై ఎటువంటి కారణాలు లేకుండా తిరగరాదన్నారు. ఆకారణంగా ఎవరైనా తిరిగితే అటువంటి వారిపై బైక్ దొంగతనాలకు పాల్పడేవారుగా, లేదా గంజాయి స్మగ్లర్లుగా పరిగణించి పోలీసు స్టేషన్కు తరలించి కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. అలాగే బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై సైతం కేసులు నమోదు చేస్తామన్నారు. అంతేకాకుండా యువత అనుమానస్పదంగా రోడ్లపైకి సంచరించినా. మద్యం మత్తులో వాహనాలు నడిపి. ప్రమాదాలకు కారణాలవుతున్న వాహనదారులపైన చర్యలు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయాన్ని మండల ప్రజలందరూ గమనించి పోలీసు వారికి సహరించాలని ఎస్ఐ రవీంద్ర ప్రజలకు కోరారు.

పిల్లలను మంచి మార్గంలో పెట్టే బాధ్యత తల్లిదండ్రులదే : తహసిల్దార్

విశాలాంధ్ర-గంగవరం : పిల్లలచదువు విషయంలోనూ,మంచి మార్గంలో నడిపించే బాధ్యత తల్లిదండ్రులపైనే ఉందని తహసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. టేకుల వీధి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల యందు జరిగిన విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఆయన హాజరయ్యారు. పాఠశాల యందు వుండవలసిన తీరు గురించి, తల్లిదండ్రులు పిల్లల పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురుంచి విపులంగా మాట్లాడారు. ముఖ్యంగా పిల్లలు పాఠశాల లో ఎలావుంటున్నారో ఉపాధ్యాయులను సంప్రదిస్తూ తెలుసుకోవాలని, ఒకవేళ క్రమశిక్షణ తప్పుతుంటే తగు శ్రద్ధ చూపుతూ మంచి దారిలో పెట్టాలని, లేకపోతే వాళ్ళే రేపు సమాజానికి చేటు చేస్తారని, చిన్న వయస్సులోనే పిల్లలను మంచి మార్గంలో పెట్టాలని హితవు అలికారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.నాగేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రుల సహకారం కీలకమని, ప్రతినెలా జరిగే తల్లి దండ్రుల సమావేశంలో అందరూ తల్లిదండ్రులు తప్పక పాల్గొనాలని కోరారు. ఈకార్యమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కారం. నాగేశ్వరరావు దొర, వైస్ చైర్మన్ పాతర రాణి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జక్కర వలస ఎత్తిపోతల నిర్వహణ భాధ్యత రైతు కమిటీలదే

విశాలాంధ్ర-సీతంపేట : ఎత్తిపోతల నిర్వహణ పూర్తి భాధ్యత రైతు కమిటీలదేనని శ్రీకాకుళం నీటిపారుదల సంస్థ కార్య నిర్వాహక ఇంజనీర్ కే.వి.వి. సుబ్రహ్మణ్యం అన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఎపిఎస్ఐడిసి నిర్మించిన ఎత్తిపోతల పథకం భాధ్యతా, నిర్వహణ రైతులు, రైతు కమిటీలకు అప్పగించడం జరిగిందన్నారు. నీటి తీరువా వసూలు చేసి ఎత్తిపోతల పథకం నిర్వహణ సక్రమంగా చేయాలని అయన సూచించారు. మండ పంచాయతీలోని జక్కరగూడ, రాయిమానుగూడ గ్రామాల గిరిజన రైతులు సుమారు వంద ఎకరాల్లో వరి, రాగులు, నువ్వులు, మొక్కజొన్న పండిస్తున్నారని పేర్కొన్నారు. వారికి ఎత్తిపోతల పథకం ద్వారా సకాలంలో నీటిని విడుదల చేయాలని సూచించారు. ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తోందని అన్నారు. ఎత్తిపోతల పథకం నిర్వహణకు, రిపేర్లకు రైతు కమిటీలు ఇరవై శాతం ఖర్చు భరించాలని, మిగిలిన మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. సీతంపేట మండలంలోని ఎంగుపేట ఎత్తిపోతల పథకంనకు పంపులు, మోటార్లు, సర్వీసింగ్, ఇతర పనులకు సుమారు ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఉన్నతాధికారులకు నివేదికలు సమర్పించామని ప్రకటనలో తెలిపారు.

పేదల పెన్నిధి చంద్రబాబు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల పెన్నిదని ఎమ్మెల్యే విజయ్ చంద్ర కొనియాడారు. సూర్యుడు ఉదయించక ముందే పింఛన్ దారులు ఇంటి కి వెళ్లి తలుపు తట్టి పింఛన్లు అందించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పింఛన్లు పంపిణీ ఒకటో తేదీని పార్వతీపురం మండలం నర్సిపురం గ్రామంలో ఎమ్మెల్యే ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే వృద్ధాప్య వితంతుపించెలను 3000 నుంచి 4000 కు వికలాంగ పింఛన్ 3000 నుంచి 6000 కు పెంచుతామని ఇచ్చిన మాట తూచ తప్పకుండా అమలు చేసి ముఖ్యమంత్రి మాట నిలబెట్టుకున్నారన్నారు. పేదల కు ఆర్థిక భరోసా ఉండాలను నిర్ణయంతో పింఛన్ల పెంపు చేసి అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలంలోని ములక్కాయ వలస ఆదర్శ పాఠశాలలో మంగళవారం విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఈ సమావేశంలో ప్రిన్సిపల్ ఎం.రత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థులు స్కూలుకు వచ్చేటప్పుడు ఏ విధంగా వస్తూ వెళ్తున్నారు. తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి ముఖ్యంగా ఇంటిదగ్గర పిల్లలు చదువుతున్నారా లేదా సెల్ లో గేమ్స్ ఆడుతున్నారా అనేది తల్లిదండ్రులుగా మీరు పరిశీలించాలి స్కూల్లో ఉన్నంతవరకు మా పర్యవేక్షణలో ఉంటారు ఈ సంవత్సరం విద్యార్థులు ఇంటికొచ్చాక వాళ్లపై తల్లిదండ్రులు కచ్చితంగా మీ పర్యవేక్షణ ఉండాలి అని తెలిపారు విద్యాశాఖ నిర్వహిస్తున్న చెకుముకి పరీక్ష గాను ఎనిమిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్ఎంఎంఎస్ పరీక్షలు గాను ఎనిమిదవ తరగతి విద్యార్థులు 23, మంది ఎంతవరకు అప్లై చేశారు మిగిలిన వారు కూడా రేపటిలాగా అప్లై చేసుకోవాలి, అని చెప్పారు క్లాస్ టీచర్స్ ఆరు నుంచి 10 వ తరగతి వరకు క్లాస్ టీచర్స్ అందరు కూడా విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లల గురించి ఏ విధంగా చదువుతున్నారు అని తెలియపరిచారు స్కూల్ చైర్ పర్సన్ శిస్టు భారతి మాట్లాడుతూ జిల్లాలో ములక్కాయ వలస ఆదర్శ పాఠశాల 10వ తరగతి ఫలితాలలో మంచి పేరు రావాలని ఇటు ఉపాధ్యాయులకు గాను విద్యార్థులు తల్లిదండ్రులుగాను తెలియపరిచారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని మద్యం దుకాణ సిబ్బంది నిరసన

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : ప్రభుత్వ మద్యం దుకాణంలో పని చేసిన సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అరుకులోని మద్యం దుకాణనీ మూసివేసి ప్లకార్డులు పట్టుకుని నినాదాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మద్యం దుకాణ సిబ్బంది క్రిష్ణ, సురేష్, సన్యాసిరావు, సోమేశ్వరరావు మాట్లాడ్లాతూ. అయిదేళ్లుగా ప్రభుత్వ మద్యం దుకాణంలో పని చేస్తూ కుటుంబాలను నెట్టుకు వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రైవేటు దుకాణాల ఏర్పాటుకు చర్యలు చేపట్టిందన్నారు. దీనిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలు వీధిన పడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో రాత పరీక్ష ద్వారా ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఎంపీకయ్యి పని చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి ఉద్యోగ భద్రత కల్పించి అదుకోవాలని వారు కోరారు.

పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శరన్నవరాత్రి మహోత్సవాలు

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి యున్న ప్రముఖ ఇలవేల్పు, ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ శ్రీ శ్రీ పోలమాంబ అమ్మవారి దేవాలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సరం ఆశ్వీయుజ శుక్ల పాడ్యమి గురువారం అనగా తే 03-10-2024 ది నుండి తే 12-10-2024ది శనివారం వరకు శరన్నవరాత్రి మహోత్సవములు వైభవంగా జరుగును. ఈ దసరా ఉత్సవములు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించడం జరుగును. శ్రీ అమ్మవారికి ప్రతిరోజు ప్రత్యేక పూజలు విశేష హోమములు నిర్వహించబడును. కావున భక్తులందరూ శరన్నవరాత్రి మహోత్సవంలలో ప్రతిరోజు పాల్గొని శ్రీ అమ్మవారి దివ్య ఆశీస్సులు పొంది తరించ కోరుతున్నాను కార్యనిర్వాహణాధికారి వి వి సూర్యనారాయణ వివరాలు తెలిపారు

మన్యంలో 95 శాతం పెన్షన్లు పంపిణీ

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలోని మంగళవారం 95 శాతం పెన్షన్ పంపిణీ జరిపామని ఎంపీడీవో గీతాంజలి తెలిపారు. గొయిది సచివాలయం పరిధిలో, శిలగాం గ్రామపంచాయతీ బెత్తుపురంలోని బొంబదమ్మ పెన్షనర్ కు 4000 రూపాయల వృద్ధాప్య పెన్షన్ ఇచ్చినందుకు చాలా సంతోషిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సింహాచలం, వెల్ఫేర్ అసిస్టెంట్ శ్యామ్ పాల్గొన్నారు.

స్వచ్ఛత హి సేవలో అందరూ భాగస్వాములు కావాలి : కలెక్టర్

విశాలాంధ్ర- రంపచోడవరం : జిల్లాలో స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో అందరూ బాగా స్వాములు కావాలని జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ ప్రాంగణం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత థీంతో శ్రమదానం ర్యాలీని ప్రారంబించి ర్యాలీలో పాల్గొన్నారు. ముందుగా ఐటీడీఏ ప్రాంగణంలో చెత్తాచెదారాన్ని పరిశుభ్రం చేసారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తా చెదారాన్ని శ్రమదానంతో తొలగించారు. వివిధ కళాశాలలు, పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు కార్యాలయాల అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. మహాత్మా గాంధీ కేవలం రాజకీయ స్వతంత్రమే కాక స్వచ్ఛమైన భారతదేశ అభివృద్ధిని కూడా ఆకాంక్షించారని, దానిని స్ఫూర్తిగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధించిన తర్వాత స్వచ్ఛభారత్ సాధించే లక్ష్యంతో కృషి చేయాలని సూచించారు. వారానికి రెండు గంటలు చొప్పున సంవత్సరంలో 100 గంటలు శ్రమదానం చేయాలని సూచించారు. వీధి వీధికి, గ్రామ గ్రామానికి స్వచ్ఛంద ప్రదేశ్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ కోసం ప్రచారం చేసి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి శుక్రవారం ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు శ్రమదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని అందరు కలిసికట్టుగా కార్యక్రమం అమలుకు ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు. వర్తక దుకాణాల వద్ద చెత్తాచెదారం లేకుండా ఆయా వర్తకులు జాగ్రత్త పడాలని, కొబ్బరి బొండాలు అమ్మేవారు చెత్తను ఒక సంచిలో వేయాలని సూచించారు. మన వీధిలో, మన గ్రామాలు, మన ప్రాంతాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు శ్రమదానం ద్వారా నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-పార్వతీపురం/సీతానగరం : జిల్లాలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమాలు నేటితో ముగియనున్నాయి.గత నెల 17న ప్రారంభమైన కార్యక్రమాలు గాంధీ జయంతి కార్యక్రమంతో ముగియనుంది.జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అదేశాలు, సూచనలు సలహాలను పాటించి జిల్లా గ్రామపంచాయతీ అధికారి కె.రామచంద్రరావు, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఓ ప్రభాకరరావు తదితర జిల్లా అధికారులు కార్యక్రమాన్ని విజయవంతంగా అన్ని మండలాల్లోనూ, పురపాలక సంఘాల్లో కార్యక్రమాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నిర్వహించారు. ఇదిలా ఉండగా సీతానగరం మండలంలోని 35 గ్రామపంచాయతీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్వచ్ఛత హిసేవా కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి వాటి వివరాలను కూడా సకాలంలోనే పంచాయతీ కార్యదర్శిలు అప్లోడ్ చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాలతో పాటు, జిల్లా గ్రామపంచాయతీ అధికారి రామచంద్రరావు ఆదేశాలు, సూచనలమేరకు ఈకార్యక్రమంలను పంచాయతీ కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,గ్రీన్ అంబాసిడర్లు పాల్గొని నిర్వచించారు.ఈకార్యక్రమంలో సర్పంచులు, టిడిపి నాయకులు,సచివాలయం సిబ్బంది కూడా పాల్గొన్నారు.పంచాయతీ కార్యదర్శులు తిరుపతిరావు, మనోహర్, పీటర్ పాల్, శ్రీనివాసరావులు,శశిభూషణరావు, మురళి, సంతోష్ కుమార్, కామేశ్వరరావు,రమేష్, సుధారాణి, పై.సౌజన్య,ధనలక్ష్మి, గౌరేశ్వరి,వెంకటనాయుడు, మోహనరావు,పద్మావతి, గౌతమి, రజిని, జెరూష, అశోక్,రోహిణి, సాయి ప్రియాంక,పైడిరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉపాధిహామీపథకం గ్రామసభలు : నేడు గాంధీ జయంతి సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో చట్టబద్ధ గ్రామసభలు సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని కార్యదర్శులు తెలిపారు. ఉదయం పూట నిర్వహించే గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు నాయకులు హాజరు కావాలని కోరారు.

మద్యం దుకాణాల నోటిఫికేషన్ విడుదల : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : మద్యం దుకాణాలు కేటాయింపునకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. నోటిఫికేషను అనుసరించి జిల్లాలో మద్యం షాపులకు సంబంధించి ధరఖాస్తులు కోరుతూ గెజిట్ విడుదల చేసినట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. 2024 సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలను కేటాయించుటకు నేడు ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఇందులో భాగంగా పార్వతీపురం జిల్లాలో పార్వతీపురం, పాలకొండ, కురుపాం, సాలూరు, సీతానగరం ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గల 52 మద్యం దుకాణాలకు దరఖాస్తులు స్వీకరించబోతున్నామన్నారు. ఈప్రక్రియను పారదర్శకంగా, విజయవంతంగా పూర్తిచేయుటకు పర్యవేక్షణచేయుటకు ఎక్సైజ్ స్టేషనుల వారీగా ప్రత్యేక అధికారులను నియమించడం జరుగుతుందన్నారు. అక్టోబరు 3నుండి 9వ తేదీవరకు కార్యాలయ పనిదినాలలోధరఖాస్తులు స్వీకరించబడునని, 11న ఎం.ఎ. నాయుడు కన్వెన్షను హాలు నందు షాపులు కేటాయింపులు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు చేయు వ్యక్తులు సదరు మద్యం దుకాణాలకు సంబంధించిన ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో దరఖాస్తులు చేసుకోవచ్చునని అన్నారు. ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా కూడా ధరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. రెండు లక్షలరూపాయలు దరఖాస్తు రుసుముతో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.గుర్తింపు పొందిన బ్యాంకుల నందు 2లక్షల రూపాయల డిమాండ్ డ్రాఫ్ట్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పేరున తీసుకుని రెండు పాసుపోర్టు సైజు ఫోటోలు తీసుకొనిరావాలని తెలిపారు. వారికి వెంటనే ఎంట్రీ పాసు అందజేయడం జరుగుతుందని తెలిపారు. షాపులు కేటాయింపులు పొందిన వారు నిర్ణయించిన ధరలో ఆరవవంతు వెంటనే చెల్లించాలని తెలిపారు. మద్యం దుకాణాల దరఖాస్తుల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ప్రొహిబిషను అండ్ ఎక్సైజ్ అధికారి బి.శ్రీనాథుడు ని జిల్లా కలెక్టరు ఆదేశించారు. ధరఖాస్తులు స్వీకరించుటకు అవసరమైతే అదనపు కౌంటర్లు ఏర్పాటుచేయాలని తెలిపారు. అప్లికేషను కౌంటరులో డిజిటల్ అసిస్టెంటు, బ్యాంకు ఉద్యోగిని నియమించాలన్నారు. శాంతి భద్రతలు సమస్య లేకుండా బందోబస్తు ఏర్పాటుచేయాలని తెలిపారు. భద్రతా చర్యలు పాటిస్తూ, పూర్తిగా పారదర్శకంగా జరగాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తావివ్వక అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

పెన్షన్ పెంపుతో పేద కుటుంబాల్లో ఆనందం : మాజీ మంత్రి కిడారి శ్రావణ్‌కుమార్

విశాలాంధ్ర-అనంతగిరి : రాష్ట్రవ్యాప్తంగా వృద్ధులకు వికలాంగులకు, వితంతువులకు ఒకటో తేదీన పెన్షన్స్ పంపిణీ ఒక బాధ్యతగా తీసుకొని కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ తెలిపారు. మంగళవారం నాడు అనంతగిరి మండలం కొత్తూరు పంచాయతీ కేంద్రంలో ఇంటింటికి పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ సారా సీతయ్య, ఉపసర్పంచ్ గాలి నరసింహమూర్తి సచివాలయ సిబ్బంది కార్యదర్శి వరలక్ష్మి, మహిళ పోలీస్ లావణ్య కలసి గడపగడపకు వెళ్లి వృద్ధులకు, మహిళలకు, అందించారు. వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు నాలుగు వేలు రూపాయలు చొప్పున, వికలాంగులకు 6000 చొప్పున అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలు లో హామీ ఇచ్చినట్లు ప్రతి ఒక్కరికి ఒకటో తేదీన 4 వెలు చొప్పున వెయ్యి రూపాయలు పెంచి అందిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ బాధ్యతలు చేపట్టగానే హామీ నెరవేర్చుకున్నరు సూపర్ సిక్స్ అని హామీలు ఇచ్చి గృహిణులకు ఏడాదికి మూడు సిలిండర్లు, 18 ఏళ్ల నిండిన ప్రతి మహిళకు నెలకు 1500 చొప్పున భరోసా, ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటివి ముఖ్యంగా అమలు చేసేందుకు ప్రభుత్వం పూర్తి కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మహిళ కు అందించేందుకు ఈ ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయని శ్రావణ్ తెలిపారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ఇచ్చిన హామీని ప్రతిదీ నెరవేర్చి లబ్ధిదారులకు అందించడమే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సూచించారు. ప్రభుత్వం ఏర్పడే 100 రోజుల్లో పేన్షన్ లతోపాటు అనేక కార్యక్రమాలు చేసేందుకు రెడీ అవుతున్నాయని తెలిపారు. ప్రతిపక్షం వారు వందరోజులకి హామీలన్నీ అమలు చేయలేదని దుష్ప్రచారం ప్రజలు, నాయకులు తిప్పి కొట్టాలని గత ప్రభుత్వం చేసే తప్పిదాలను అన్ని సరిచేసి ఇచ్చిన హామీలు ప్రతిది నెరవేర్చి తీరుతామని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బుజ్జిబాబు, కార్యదర్శి ఆనంద్ మోస్య జోగులు, బిడ్డ లక్ష్మణరావు, జగన్, శ్యామ్, సోంటని లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

అక్షర బ్రహ్మ దేవాలయాల్లో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-సీతంపేట : ఈరోజు అనగా తేది 01.10.2024 న శ్రీ అక్షరబ్రహ్మ భక్తుల సమావేశం నవ్వడా మరియు జక్రవలస దేవాలయాల వద్ద సమావేశం అయినది.ఈ సమావేశంలో హిందూ ధర్మాన్ని కాపాడడం భగవంతుని ప్రార్థించడం హిందువులు అలవర్చుకోవాలని నౌగడ అక్షరబ్రహ్మ పురోహితులు అయినటువంటి సవర ఆనందరావు , రామారావు గాయకుడు, వెంకటరావు, రామారావు, గేసయ్య మరియు తదితరులు తెలిపారు.

రానున్న దసరా పూజలు ఏవిధంగా నిర్వహించాలో,సవర జాతి రక్షించుట, పరిరక్షణ, హిందూత్వాన్ని కాపాడాలి, అని అక్షరబ్రహ్మ పురోహితులు ఆనందరావు సంబోధించారు.

జనవాణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

విశాలాంధ్ర-సీతంపేట : జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరిలో సోమవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చినవారు తమ సమస్యలు తెలియచేశారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అర్జీలు స్వీకరించారు. తక్షణ పరిష్కారం అవసరమైన సమస్యలపై అధికారులతో మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనవాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ చేనేత వికాస విభాగం ఛైర్మన్ చిల్లపల్లి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిరాశ్రయులకు వైకాపా అందించిన సాయం శూన్యం

ఎన్డీఏ కూటమి నాయకులు ఉల్లి సీతారాం, లక్కోజు నాగభూషణం

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రకృతి విపత్తులో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన గిరిజనులకు వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు ఏ విధంగానో సహాయ సహకారాలు అందించలేదని ఎన్డీఏ కూటమికి చెందిన జనసేన, తెదేపా నాయకులు అన్నారు. చిన్నగెడ్డ గ్రామంలో మంగళవారం సమావేశమైన వారు మాట్లాడుతూ ప్రకృతి విపత్తు కారణంగా జీకే వీధి మండలంలోని వివిధ పంచాయతీలలోని అనేక గ్రామాలు వరద ముంపులో అతలాకుతలం అయ్యాయన్నారు. అటువంటి నిరాశ్రయులను ఆదుకునేందుకు అధికార ఎన్డీఏ కూటమి మిత్రపక్ష పార్టీలు హుటాహుటిన ఆయా గ్రామాలకు వెళ్లి నిరాశ్రయులైన బాధితులకు పునరావాసం కల్పించడంతోపాటు నిత్యవసర సరుకులు, దుస్తులు, వంట పాత్రలు, ఇతర సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. అదే క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగ సంఘాలు, క్రిస్టియన్ మిషనరీస్ లు బాధితులకు అవసరమైన అనేక విధాలుగా సహాయ, సహకారాలు అందించారన్నారు. క్రిస్టియన్ మిషనరీస్ సమకూర్చిన సరుకులను తమ చేతులు మీదుగా పంపిణీ చేసిన వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు తామే బాధితులను ఆదుకుంటున్న అనే చందంగా ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గడచిన ఐదేళ్లలో ప్రజావసరాలపై వైకాపా ప్రభుత్వం చిన్న చూపు చూడడం వలననే మన్య ప్రాంతంలో ప్రస్తుతం దుర్భర పరిస్థితులు దర్శనమిస్తున్నా యన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, మండల కార్యదర్శి కీముడు కృష్ణమూర్తి (పండు), తెదేపా అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు, దూరి రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.